
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
మంగళవారం | 3 | జూన్ | 2025 ♦ పేజీలు : 7



# పేదల సంక్షేమం, ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రజాపాలన

**- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

- 9 వేల 326 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం
- పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా
- ఖమ్మం జిల్లాలో నూతనంగా 5 వేల 298 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ
- ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు
- మా పాప - మా ఇంటి మణీ దీపం కార్య క్రమంపై జిల్లా కలెక్టర్ కు అభినందన
- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ సీఎం

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** పేదల సంక్షేమం, ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రజా పాలన అందిస్తున్నామని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.సోమవారం ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం ముఖ్య అతిథి అమర వీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో పోలీసు గౌరవవందనం స్వీకరించి జాతీయ పతాకా విష్కరణ చేసి తన సందేశాన్ని ప్రజలకు తెలియజేశారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని, భారత దేశంలోనే, ప్రపంచ స్థాయిలో

మిగతా 2 లో...



## ఆర్థిక భారాన్ని మోస్తూ
# ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నాం..

- ఒకే సంవత్సరం రైతులకు నేరుగా 35 వేల కోట్లకు పైగా నిధులను అందించాం
- సామాన్యుడిలా కలిసిపోతూ పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక అభినందనలు
- భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మంత్రి తుమ్మల

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక గత పాలకులు రాష్ట్రంపై మోపిన ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం సాయంత్రం నగరంలోని స్థానిక శ్రీభక్త రామదాసు కళాక్షేత్రం నందు నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గ స్థాయి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కార్యక్రమాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ప్రజాప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వీడియో రూపంలో ప్రదర్శించారు. ఖమ్మం నియోజకవర్గం వార్షిక

మిగతా 2 లో...

## అనాసాగరంలో వెలుగు చూసిన
# మరో కొత్త శాసనం



- నేలకొండపల్లి చరిత్రకు మరో కలికితురాయిగా దొరికిన కాకతీయుల కాలం నాటి శాసనం
- దేవాలయాలు ఏమయ్యాయో కానీ దానశాసనం మిగిలింది.కాకతీయ గణపతిదేవుని కాలంనాటి రేచర్ల రెడ్డిరాజుల దాన శాసనం

**నేలకొండపల్లి, జూన్ 2 ప్రజాజ్యోతి :** నేలకొండపల్లి మండలంలోని అనాసాగరం లోబొ్రాయి ఏరియా రావి చెట్టు సెంటర్లో కాకతీయ కాలపు శాసనం వెలుగుచూసింది. నాలుగు డుగుల పొడవు అడుగు మందంతో వున్న నాలుగుముఖాల నల్లరాతి బండపై ఒకవైపున 19 పంక్తుల, తెలుగులిపి, తెలుగుభాషలో వేయబడిన కొత్త శాసనాన్ని కొత్త తెలంగాణచరిత్రబృందం కో–కన్వీనర్ కట్టా శ్రీనివాస్

మిగతా 3 లో...

# నిరుపేదల ముఖంలో చిరునవ్వు చూడడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- గ్రామాలలో భూ సమస్యల పరిష్కారానికి చర్యలు
- పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు
- తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్య క్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి
- ఇటీవల మరణించిన వారి పలు కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.



3 లో...

# పేదల సంక్షేమం, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రజా పాలన

(మొదటి పేజీ తరువాయి...)

అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ –2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందనీ, పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరి పాలన లక్ష్యాలుగా తెలంగాణ రైజింగ్ –2047 విజన్ పాలసీ రూపోందించా మన్నారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను సిద్ధం చేసిందని అన్నారు.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ను ప్రక్షాళన చేసి, గ్రూప్ పరీక్షలు విజయ వంతంగా నిర్వహించామని, నిరుద్యోగ యువతకు భవిష్యత్తుపై ఆశలను కల్పిస్తూ ఏడాది కాలంలోనే 55 వేలకు పైగా ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేసి నియామక పత్రాలను అందజేశామని తెలిపారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పర్యావరణహిత ఇంధనాన్ని అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ను రూపొందించిందని, ఇందులో భాగంగా 2030 నాటికి 20 వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన పునరుత్పాదక ఇంధన వనరుల ఆధారిత విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందనీ, ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ప్రవేశ పెట్టి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందనీ, దీని ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు మహిళలకు 167 కోట్ల 89 లక్షల రూపాయలు ఆదా అయ్యాయని అన్నారు.నానాటికి పెరుగుతున్న గ్యాస్ సిలిండర్ ధరల భారం మహిళలపై పడకుండా గ్యాస్ సిలిండర్ ను సబ్సిడీ పై 500 రూపాయలకే ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తున్నదనీ, ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల 42 వేల 146 కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లను సబ్సిడిపై సరఫరా చేసి సంబంధిత లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో 26 కోట్ల 30 లక్షల రూపాయలు సబ్సిడీ సొమ్ము జమ చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు.గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోబడి విద్యుత్ వినియోగిస్తున్న ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తున్న దని, జిల్లాలో 130 కోట్ల 18 లక్షల రూపాయల సబ్సిడీ చెల్లించి 2 లక్షల 43 వేల 647 కుటుంబాలు లబ్ది పొందినట్లు తెలిపారు.నిరుపేదలకు ప్రభుత్వం సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశ పెట్టిందని, ఖమ్మం జిల్లాలో 9 వేల 326 మంది లబ్దిదారులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసిందని, ఇంటి నిర్మాణ పురోగతి ప్రకారం నాలుగు దశలలో గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వం లబ్ధిదారులకు నేరుగా 5 లక్షల రూపాయలు జమ చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మన జిల్లాలో మహిళా మార్ట్, క్యాంటీన్, 64 స్త్రీ టీ షాపులు ఏర్పాటు చేశామని, 379 లక్షల 43 వేల రూపాయలతో 613 క్యాటిల్ షెడ్లు, 57 లక్షల 13 వేల రూపాయలతో 28 పౌల్ట్రీ షెడ్లు పూర్తి చేశామని అన్నారు.మధిర నియోజకవర్గంలో మహిళల ఆర్థిక సాధికారతను పెంచేందుకు ఇందిరామహిళా డెయిరీ ప్రాజెక్ట్ చేపట్టామన్నారు. ఇందులో భాగంగా 21 వేల మంది స్వయం సహాయక సంఘ సభ్యులకు రెండు పాడి గేదెలను ఇచ్చి, వారి నుండి పాలు సేకరించి, డెయిరీ ద్వారా ఆ పాలను విక్రయించడం జరుగు తుందని, ఇందిరా మహిళా డెయిరీ ద్వారా వచ్చే లాభాలు కూడా సంఘ సభ్యులకు జమ చేస్తామని అన్నారు.రైతు సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత కల్పించిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఖమ్మం జిల్లాలో లక్షా 31 వేల 760 మంది రైతులకు సంబంధించి రెండు లక్షల రూపాయల వరకు మొత్తం 912 కోట్ల 10 లక్షల రూపాయల రుణ మాఫీ చేసామని అన్నారు.పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి ఖమ్మం జిల్లాలో 2 లక్షల 89 వేల 31 మంది రైతుల ఖాతాలో 259 కోట్ల 74 లక్షల రూపాయలను రైతు భరోసా నిధులు జమ చేసామని డిప్యూటీ సీఎం అన్నారు.అకాల వర్షాలకు పంట నష్టపోయిన 28 వేల 407 ఎకరాలకు పది వేల రూపాయల చొప్పున పరిహారం జమ చేయడం జరిగిందని అన్నారు. యాసంగి సీజన్ లో 32 వేల 102 మంది రైతుల వద్ద నుండి 21 లక్షల 66 వేల క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసి, 48 గంటలలోగా చెల్లింపులు చేసామని తెలిపారు.సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తున్నదని, జిల్లాలో 47 వేల 494 మంది రైతులకు 136 కోట్ల 33 లక్షల రూపాయల బోనస్ అందించామని తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న 2118 మంది రైతులకు 21 కోట్ల సబ్సిడీతో 7801 ఎకరాలలో డ్రిప్ సౌకర్యం కల్పించామని అన్నారు.ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలో 229 కోట్లతో చేపట్టిన త్రాగునీటి సరఫరా పనులు తుది దశలో ఉన్నాయని, వైరా పట్టణంలో దాదాపు 28 కోట్లు, మధిర పట్టణంలో 17 కోట్లతో త్రాగునీటి పనులు చేపట్టామని, మధిర పట్టణంలో 128 కోట్ల అంచనాతో చేపట్టిన భూగర్భ త్రాగునీటి సరఫరా పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.రఘునాధపాలెం మండలంలో రైతులకు సాగునీరు అందించేందుకు ప్రత్యేకంగా మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని ప్రతిపాదించి రికార్డు సమయంలో పూర్తి చేసి, చెరువులను నింపి ఆయకట్టు స్థిరీకరణ సాధించామని అన్నారు. మున్నేరు నది నుండి పాలేర్ లింక్ కెనాల్ వరకు 102 కోట్ల 92 లక్షల అంచనా వ్యయంతో లింక్ కెనాల్ నిర్మాణానికి టెండర్లు పిలిచినట్లు తెలిపారు. ఖమ్మం నగరాన్ని వరదల నుండి కాపాడడానికి మున్నేరు నది కిరువైపులా ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి 525 కోట్ల 36 లక్షలతో చేపట్టగా, పనులు వేగంగా జరుపుతున్నట్లు తెలిపారు.ఖమ్మం జిల్లాలో నూతనంగా 5 వేల 298 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ చేశామని అన్నారు. ఉగాది పర్వదినం నుండి ఖమ్మం జిల్లాలో తెల్ల రేషన్ కార్డులు ఉన్న 3 లక్షల 84 వేల 734 కుటుంబాలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున నెలకు 66 లక్షల 64 వేల 572 కిలోల సన్న బియ్యాన్ని 748 చౌక ధరల దుకాణాల ద్వారా సరఫరా చేస్తున్నామని అన్నారు.భూ వివాదాలకు తావు లేకుండా, భూ యాజమాన్య హక్కులు పూర్తిగా పరి రక్షించడానికి ప్రభుత్వం ఒక చారిత్రాత్మక సంస్కరణసి గా భూ భారతి చట్టాన్ని ఏప్రిల్ 14, 2025న ప్రవేశ పెట్టిందని, మన ఖమ్మం జిల్లాలో నేలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుండి 3 వేల 224 దరఖాస్తులను స్వీకరించి, ప్రత్యేక టీముల ద్వారా ప్రతి దరఖాస్తును పరిశీలించి, అర్హత కలిగిన దరఖాస్తుదారులందరి సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు.మధిర నియోజకవర్గంలోని బోనకల్ మండలాన్ని రెండవ పైలట్ మండలంగా ఎంపిక చేసి, రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, జూన్ 3 అంటే రేపటి నుండి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రైతులందరి సమస్యలు పరిష్కరించుటకు ఆదేశాలు జారీ చేసామని తెలిపారు.అమ్మాయి పుట్టడం అదృష్టమనే భావన కలగాలని, జిల్లా కలెక్టర్ “మా పాప– మా ఇంటి మణిదీపం” అనే కార్యక్రమం చేపట్టి ఆడపిల్ల పుట్టిన ఇంటికి కలెక్టర్, జిల్లా స్థాయి అధికారులు వెళ్లి, వారికి శుభాకాంక్షలు తెలిపి, స్వీట్లు పండ్లు ఇచ్చి, వారిని సన్మానించి, ఆడపిల్ల ఔన్నత్యం తెలుపుతూ మంచి సందేశం ఇవ్వడం జరుగుతున్నదని, ఈ కార్యక్రమం పట్ల ప్రజల్లో మంచి స్పందన రావడంతో పాటు, అమ్మాయిని అబ్బాయి లతో సమానంగా పెంచాలనే భావన ప్రతి తల్లిదండ్రుల్లో కలుగుతుందని, మంచి కార్యక్రమం చేపట్టిన జిల్లా కలెక్టర్ ని డిప్యూటీ సీఎం ప్రత్యేకంగా అభినందించారు.కళ్యాణ్ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాల క్రింద ఆడపిల్ల వివాహాల నిమిత్తం ప్రభుత్వం గత సంవత్సరంలో 5 వేల 72 మంది లబ్ధిదారులకు 50 కోట్ల 77 లక్షల 88 వేల 352 రూపాయలు పంపిణీ చేసిందని అన్నారు.కోదాడ–ఖమ్మం నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణం 1583 కోట్లతో పూర్తి చేసుకున్నామని, ఖమ్మం–దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నాలుగు వరుసల జాతీయ రహదారి పనులు నాలుగు ప్యాకేజీల్లో 2925 కోట్లతో పనులు 90 శాతానికి పైగా పూర్తయినట్లు తెలిపారు. ఖమ్మం పట్టణ ముఖ ద్వారమున ఉన్న మున్నేరు నదిపై 180 కోట్లతో తీగల వంతెన నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.జిల్లాలోనీ ఖిలా రోప్ వే, పాలేరు లేక్ పార్క్, నేలకొండపల్లి బౌద్ధ స్తూపం, ఇతర పర్యాటక ప్రాంతాల అభివృద్ధికీ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.అనంతరం ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమర వీరుల కుటుంబ సభ్యులను డిప్యూటీ సీఎం సన్మానించారు. దేశ భక్తి గేయాలపై చిన్నారులు ప్రదర్శించిన ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి.వివిధ శాఖల ద్వారా అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమం ప్రతిబింబించేలా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, పౌర సరఫరాలు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖల, గృహ నిర్మాణం, రవాణ, అటవీ శాఖలకు సంబంధించిన శకటాలను ప్రదర్శించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకల సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వ్యవసాయ, ఉద్యానవన, వైద్య ఆరోగ్య, గ్రామీణ అభివృద్ధి, అటవీ, విద్యుత్, మైనార్టీ శాఖల ద్వారా స్టాల్స్ ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సిపి సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు,నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, డి.ఆర్.ఓ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ. నరసింహా రావు, సంబంధిత అధికారులు, తెలంగాణ అమరవీరుల కుటుంబాల సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

---

# ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నాం...

(మొదటి పేజీ తరువాయి...)

నివేదికను తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పోలీస్ కుటుంబంలో నుంచి వచ్చినప్పటికీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రైతులు, మహిళలు, ప్రజల అవసరాల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తూ, సామాన్యుడిగా వెళ్లి ప్రజలలో కలిసి పోతున్నారని, ప్రభుత్వ పథకాలను ఏ రకంగా అమలు చేస్తే జిల్లా ప్రజలకు మేలు చేయవచ్చు అని ఆలోచించి మానవతా కోణంతో నిర్ణయాలను జిల్లా కలెక్టర్ తీసుకుంటున్నారని, సంవత్సర కాలంలో ప్రజలలో కలెక్టర్ గా మంచి పేరు సంపాదించారని ప్రశంసించారు.ఖమ్మం నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమ పథకాల ఫలాలపై రూపొందించిన నివేదిక ప్రతి ఒక్కరికి చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే ప్రజల ఆకాంక్షల మేరకు నూతన పథకాలను మహిళలు, రైతులు, యువకులు కేంద్రంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.గత పాలకుల నుంచి వచ్చిన ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షల మేరకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుదారులకు 10 వేల కోట్లతో సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ఒక సంవత్సర కాలంలో రైతులకు 35 వేల కోట్ల పైగా నిధులు నేరుగా అందించామని అన్నారు. నార్లు వేసే కంటే ముందే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ అవుతాయని మంత్రి తెలిపారు.ప్రభుత్వం ప్రస్తుతం రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు, ఇతర ఎరువులు రైతులకు సబ్సిడీతో అందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి కోసం రాష్ట్రంలో సంవత్సరానికి ప్రభుత్వం 40 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వీటిని సక్రమంగా వినియోగించుకునేలా స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు.నిరు పేదలకు ఇచ్చే నిధులు వృథా కావద్దని అన్నారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పాలన సాగిస్తోందని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం త్వరగా పూర్తిచేసి రైతులకు నీరు అందిస్తామని, జాతీయ రహదారుల నిర్మాణం ప్రణాళిక ప్రకారం పూర్తి చేస్తామని అన్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు వారి డివిజన్/వార్డు పరిధిలో ప్రభుత్వం ద్వారా ఎవరికి ఎటువంటి లబ్ది జరిగిందో వివరాలు సేకరించాలని అన్నారు. పేద ప్రజలు మనపై పెట్టుకున్న విశ్వాసం నెలకొల్పేలా మన పాలన సాగాలని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అమ్మాయి పుడితే పండగ వాతావరణం ఉండాలనే లక్ష్యంతో మా పాప మా ఇంటి మణి దీపం కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలో గత 12 వారాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా అధికారులు ఆడపిల్ల పుట్టిన ఇంటికి వెళ్ళి స్వీట్ బాక్స్ అందించి తల్లిదండ్రులను సన్మానించడం ద్వారా అమ్మాయి పుట్టడం ఒక అదృష్టం అనే భావన వ్యాప్తి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, స్త్రీ టీ స్టాల్, షీరాక్స్ సెంటర్, క్యాంటీన్ వంటి 4 వేలకు పైగా వ్యాపార యూనిట్ లను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేశామని అన్నారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేసిన పరికరాలు విక్రయించేందుకు ఖమ్మం మహిళా మార్ట్ ను ఇటీవలే మంత్రి ప్రారంభించారని కలెక్టర్ తెలిపారు.భూ భారతి చట్టం క్రింద 640 మంది పైగా లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ అందిస్తున్నామని, వీటిలో 300 పైగా మహిళలు ఉన్నారని, ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం సౌకర్యం వల్ల మహిళలు ఉపాధి అవకాశాలు పెరిగాయని అన్నారు. యువతకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ రంగంలో ఉన్న 55 వేలకు పైగా ఖాళీలను మొదటి ఏడాది లోనే భర్తీ చేసిందని కలెక్టర్ తెలిపారు.అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ప్రభుత్వం 200 కోట్ల నిధులతో నిర్మాణ పనులు చేపట్టిందని, ప్రస్తుతం మన జిల్లాలో ఖమ్మం ,పాలేరు, మధిర అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో వీటిని నిర్మాణానికి టెండర్లు పూర్తి చేశామని, అదేవిధంగా సత్తుపల్లి, వైరా నియోజకవర్గంలో యంగ్ ఇండియా సమీకృత స్కూల్స్ త్వరలో టెండర్లు చేపడతామని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పేరిట స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా 32 కోట్లతో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పించే పనులు పూర్తి చేశామని అన్నారు. వుయ్ కెన్ లెర్న్ అనే స్కీం క్రింద 60 పాఠశాలల్లో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సు నేర్పామని, రాబోయే సంవత్సరంలో 200 పాఠశాలలకు దీన్ని విస్తరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.రికార్డు స్థాయిలో జిల్లాలో వరి సాగు జరిగిందని, 300 కు పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు సేకరణ పూర్తి చేశామని, రైతులకు రెండు సీజన్లు కలిపి దాదాపు 150 కోట్లకు పైగా సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించామని, ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు.లాభదాయక వ్యవసాయం ప్రోత్సహించేందు కు ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు ప్రోత్సహిస్తుందని, గత 12 నెలల కాలంలో నూతనంగా దాదాపు 30 వేల ఎకరాల రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేందుకు డీడీలు చెల్లించారని కలెక్టర్ తెలిపారు. రైతు నేస్తం కార్యక్రమం క్రింద రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆధునిక సాగు పద్ధతులపై శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.మహిళల ఆరోగ్యాన్ని కాపాడేందుకు పేదల ఇంటికి గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, గ్యాస్ సిలిండర్ భారం పేదలపై పడకుండా ప్రభుత్వం 500 రూపాయలకే సబ్సిడీతో సరఫరా చేస్తుందని అన్నారు. పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రజల జీవన విధానం మారిపోతుందని, ప్రజలలో ధైర్యం పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ లో ముందస్తుగా 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, రాబోయే రోజుల్లో అర్హులైన అందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం అవ్వాలని వడ్డీ లేని రుణాలు అందిస్తున్నా మని అన్నారు. మహిళ ఆర్థికంగా స్థిర పడితే కుటుంబం బాగుపడుతుందని ఉద్దేశంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.రైతులు, యువత అన్ని వర్గాల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మా పాప – మా ఇంటి మణి దీపం కార్యక్రమం ద్వారా జిల్లాలో ఆడపిల్ల పుట్టిన తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు వెళ్లి స్వీట్ బాక్స్ అందించి సన్మానిస్తున్నారని, ఇటువంటి మంచి కార్యక్రమం ప్రారంభించిన కలెక్టర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.జడ్పి సీఈవో దీక్ష రైనా మాట్లాడుతూ,ప్రజల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, ప్రత్యేక రాష్ట్ర సాధనకు అనేక పోరాటాలు జరిగాయని, అమరులు వారి ప్రాణాలను త్యాగం చేశారని ఆమె గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన 11 సంవత్సరాల తర్వాత ఐక్యతకు, అభివృద్ధికి చిహ్నంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని అన్నారు. వ్యవసాయం, సాంకేతికత, వైద్యం వంటి అన్ని రంగాలలో తెలంగాణ రాష్ట్రం అద్భుత ప్రగతి సాధించిందని అన్నారు. దేశంలోని ప్రతి అభివృద్ధి ప్రమాణాల్లో తెలంగాణ రాష్ట్రం అత్యున్నత స్థానంలో నిలుస్తుందని ఆమె తెలిపారు.అంతకుముందు కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు నిర్వహించిన కళా ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి.అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు నాణ్యత గల విత్తనాలను పంపిణీ చేశారు. మెప్మా క్రింద 178 మహిళా సంఘాలకు 10 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్ ను మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా , మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ షఫీ ఉల్లా, డిప్యూటీ సీఈవో నాగపద్మజ, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ముఖంలో చిరునవ్వు చూడడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం



**తిరుమలాయపాలెం, జూన్ 2, ప్రజాజ్యోతి :** నిరుపేదల ముఖంలో చిరునవ్వు చూడడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మంత్రి, తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తిరుమలాయపాలెం మండలంలోని రఘునాథ పాలెం గ్రామంలో బీటీ, సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులకు, గోల్ తండా, దమ్మాయిగూడెం గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు, గోపాలపురం, చింతపల్లి స్టేజి గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, కొక్కిరేణి గ్రామంలో జెడ్.పి.హెచ్.ఎస్. పాఠశాలలో అదనపు తరగతి గదులు, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఇటీవల మరణించిన వారి పలు కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి ప్రాధాన్యతగా భావిస్తూ పాలన సాగిస్తుందని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాల్ కు 500రూపాయల బోనస్, సన్న బియ్యం సరఫరా, రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడత 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. గ్రామాలలో సిసి రోడ్లు వేస్తున్నామని అన్నారు. తరతరాల నుండి మనకు ఉన్న ఆస్తుల పట్ల గత ప్రభుత్వం ధరణి పేరుతో అభద్రత కల్పించిందని, రైతులకు ఉన్న భూ సమస్యలను అధికారులు నేరుగా గ్రామాలకు వచ్చి పరిష్కరించి భూ భద్రత కల్పించే దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ప్రభుత్వం మన మీద అప్పుల భారం పెట్టినప్పటికీ ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సోనియాగాంధీ త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం

- **దొరల పాలన తుది ముట్టించటానికే ప్రజలు కాంగ్రెస్ ను ఎన్నుకున్నారు.. ఎమ్మెల్యే రాగమయి.**
- **ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు**




**సత్తుపల్లి, జూన్2 (ప్రజా జ్యోతి):** సోనియా గాంధీ త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్, గాంధీ,సుభాష్ చంద్రబోస్, ఇందిరాగాంధీ,రాజీవ్ గాంధీ, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, యుపిఎస్ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ సార్, జలగం వెంగళరావు విగ్రహానికి,100 అడుగుల జాతీయ జెండాను ఆవిష్కరిస్తూ, విగ్రహాలకు ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మున్సిపాలిటీ 100 రోజుల ప్రణాళికలో భాగంగా ర్యాలీ తీసుకుంటూ అమరవీరుల స్థూపం దగ్గర అమరవీ రులకు సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియా గాంధీ మాత్రమేనని,కాంగ్రెస్ పార్టీకి నష్టం వస్తుందని తెలిసి కూడా తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని, కానీ ఇచ్చిన పేరును ఎన్నడూ ప్రస్తావించలేదని, ఎందరో విద్యార్థులు, జేఏసీ నాయకులు ఎందరో ప్రాణాలు అర్పించి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారని వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. పదేళ్ల దొరల పాలనలో అభివృద్ధి శూన్యమేనని,నీరు,నిధులు, నియామకాలు మాటలకే సరిపోయినాయని, ప్రజల అభివృద్ధిని పక్కనపెట్టి వారి అభివృద్ధి చెందినారని అన్నారు. దొరల పాలన తుది ముట్టించేందుకు, ప్రజలు అందరూ కంకణం కట్టుకొని కాంగ్రెస్ పార్టీను గెలిపించుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పాలన ఏర్పడి 2 సంవత్సరాల లోపు నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందజేసి చూపించినాము అన్నారు. ఏక పరిపాలన మేము చేయము, ప్రజలకు ప్రజాపాలన మాత్రమే అందిస్తామని అన్నారు. నిరుద్యోగులకు ఇప్పటికే 60వేల ఉద్యోగాలు ఇచ్చినామని, ఆనాటి ప్రభుత్వం డబల్ బెడ్ రూములు అని పేరుకు మాత్రమే అక్కడక్కడ నిర్మించారని ఇప్పటి వరకు గృహప్రవేశాలు చేయలేకుండా ఉన్నాయని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో నియోజకవర్గంలో ఇప్పటికీ 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నిర్మాణం కూడా జరుగుతుందని అన్నారు. రాబోయే 4 సంవత్సరాల్లో ఇంకా 20 వేల వరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి,మాట ఇచ్చిన పేదలకు వారి ఇంటికలను తీరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు పట్టణ మండల అధ్యక్షులు శివ వేణు గాదె చెన్నారావు చల్లగుండ్ల నరసింహారావు భీమిరెడ్డి సుబ్బారెడ్డి గొర్లమారి రామ్మోహన్ రెడ్డి కొప్పుల నరేందర్ రెడ్డి కమల్ పాషా,మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్,రఫీ,చారి,షరీఫ్, భాస్కర్,రామారావు, వందనపు సత్య నారాయణ, ఉడతలేని అప్పారావు,దొడ్డ శ్రీనివాస్ రావు, దీపక్, గండ్ర విజయ సారధి రెడ్డి, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు,కాంగ్రెస్ నాయకులు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

- **స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ**
- **సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జాతీయ పతాకా విష్కరణ చేసిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా ఉద్యోగులు కలిసి కట్టుగా పని చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, ప్రజలతో పాటు, ఉద్యోగులు, అన్ని వర్గాల వారి దశాబ్దాల పోరాటంతో తెలంగాణ రాష్ట్రం సిద్దించిందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలైన భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీతో పాటు అన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులు క్రియాశీలకంగా పనిచేయాలన్నారు.అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు అందాలని, ఇందుకై అధికారులు చిత్తశుద్ధి తో పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అనాసాగరంలో వెలుగు చూసిన మరో కొత్త శాసనం

(మొదటి పేజీ తరువాయి...)



గుర్తించి చదివారు.శాసనం మీద శివలింగం దానికి అటుఇటు సూర్య, చంద్రుల చిహ్నాలున్నాయి ఇవి దానకర్తల దానఫలాన్ని, వారి యశస్సుని ఆచంద్రార్కం అంటే సూర్యచంద్రులు వున్నంతకాలం నిలబడాలని కోరికను వ్యక్తం చేస్తాయి. మధ్యలోని శివలింగం వారి శైవభక్తికి నిదర్శనం. శక యుగం 1143/4, వృషనామ సం. శ్రావణ శుద్ధ అష్టమి గురువారంనాడు అంటే క్రీ.శ.1221 జూలై 29వ తేదీన మహామండలీశుడు కాటెయ(రుద్రసేనాని కొడుకు) రాజ్యమేలుతున్నపుడు గోవిందమాంబ, దేవసెట్టి, కొమ్మోజు కట్టించిన రుద్రసముద్రం కింద రామనాథదేవరకు 1 మర్తురు అంటే దాదాపు ఎకరంన్నర, ఆదికేశవదేవరకు 1మర్తురు, కామేశ్వరుదేవరకు 1మర్తురు, ...... లక్ష్మికి 1మర్తురు భూదానం చేసినట్లు ఈ శాసనం తెలుపుతున్నది. ఈ శాసనంలో పేర్కొనబడ్డ కాటయ దిచ్చకుంట(1217)శాసనంలో పేర్కొనబడ్డవాడే. శాసనం అచ్చుపాఠం చదివి పరిష్కరించినవారు చరిత్రబృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ కొత్త తెలంగాణ చరిత్రబృంద సభ్యులు పసుమర్తి శ్రీనివాస్, తిరుమల్ లు అనాసాగరం లో ఈ శాసనాన్ని వెతకి వెలికితీయడంలోనూ అచ్చుతీసే ప్రక్రియలోనూ సహకరించారు. గ్రామపెద్దలు గ్రామస్తులు వందలాది ఏళ్ళనుంచి తమ గ్రామం ఉనికిలో వున్నదని తెలియడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ శాసనాన్ని వదిలేయకుండా అదే బొడ్రాయి దగ్గరలో జాగ్రత్తగా ప్రతిష్టించాలని కోరుతున్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా చేసిన టీజీవో ఖమ్మం జిల్లా శాఖ




**ఖమ్మం ప్రతి నిధి ప్రజా జ్యోతి** సోమవారం టీజీవో భవనం నందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని టీజీవో జిల్లా అధ్యక్షులు, టీజీఈజేఏసీ జిల్లా కన్వీనర్ కస్తాల సత్యనారాయణ జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది. తెలంగాణ ఉద్యమములలో మలిదశ ఉద్యమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉద్యోగులు కీలకపాత్ర వహించడం జరిగింది. సకల జనుల సమ్మె రిలే నిరాహార దీక్షలు వంటావార్పు రైలు రోకో సాగరహారం భద్రాచలం రాముడు తెలంగాణలోనే ఉండాలని ఆనాడు టీజీవో రాష్ట్ర అధ్యక్షులు,టీజీఇజేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఏలూరి శ్రీనివాసరావు ఖమ్మం నడిబొడ్డున ఆమరణ నిరాహారదీక్షకు కూర్చోడం జరిగింది. వారి త్యాగ ఫలితంగానే భద్రాది రాముడు రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణలోనే ఉంచడం జరిగింది. విద్యార్థులు సకలజనులు ఉద్యోగులు రిటైర్డ్ ఎంప్లాయిస్ ఉద్యమ సమయంలో అనేక త్యాగాలు చేయడం జరిగింది . ఫలితంగానే ఈ రోజున మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై టీజీవో రాష్ట్రఅధ్యక్షులు టీజీ ఈ జెఎసి సెక్రటరీ జర్నల్ ఏలూరి శ్రీనివాసరావు నాయకత్వంలోని అన్నిసమస్యలు పరిష్కారం అవుతాయని రాష్ట్రప్రభుత్వము నుంచి సానుకూల పరిష్కారం వస్తుంది అని వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. మన్యం రమేష్‌బాబు హౌస్ బిల్డింగ్ సొసైటీ జిల్లా కార్యదర్శి డాక్టర్. పి .విజయ్ కుమార్, మహిళా అధ్యక్షురాలు జి. ఉషశ్రీ టీజీఎల్ఏ 475 రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ .కొప్పిశెట్టి సురేష్, జిల్లా బాధ్యులు డాక్టర్ హరీష్, మోదుగు వెంకటేశ్వర్లు, జల్లే పుష్పరాజ్ గోపాలకృష్ణ, యాకయ్య, రాంబాబు, శ్రీకాంత్, కిరణ్ తదితరులు పాల్గొని తెలంగాణ రాష్ట్రానికి కీలక భూమిక పోషించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి, డాక్టర్ ప్రొఫెసర్ జయశంకర్ కి, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలదండలతోని పుష్పాంజలి ఘటించడం జరిగింది.

## తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం వేడుకల్లో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టి ప్రజల 70 ఏండ్ల కలను సాకారం చేసిన మహానేత కేసీఆర్ పేరు ప్రతిష్టలు సూర్యచంద్రులు ఉన్నంత కాలం కలకాలం నిలిచి ఉంటాయని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.కేసీఆర్ వంటి దార్శనికులు, వైతాళికులు,మహా నాయకులు ఎప్పుడో వందల ఏళ్లకు ఒకసారి పుడుతారని, ఉద్యమాన్ని శాంతియుతంగా ముందుకు నడిపి అనితర సాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టారన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్ లో సోమవారం జరిగిన వేడుకలలో ఎంపీ రవిచంద్ర పాల్గొని ప్రసంగించారు.కేసీఆర్ రాష్ట్రానికి పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉండి రైతు బంధు,మిషన్ కాకతీయ,మిషన్ భగీరథ వంటి వినూత్న పథకాలు ప్రవేశపెట్టి దేశం గర్వించే విధంగా గొప్పగా అభివృద్ధి చేశారని వివరించారు.కేసీఆర్ ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేసిన మిషన్ భగీరథ పథకాన్ని "హర్ ఘర్ జల్" పేరుతో కాపీ కొట్టిందని పేర్కొన్నారు. అదేవిధంగా రైతుబంధు, బీమా పథకాలను పేర్లు మార్చి పలు రాష్ట్రాలు ప్రవేశపెట్టడం జరిగిందని ఎంపీ రవిచంద్ర వివరించారు. ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు లక్షల సంఖ్యలో తరలి రావడంతో అధికార పక్షం హడలెత్తిపోయిందని,అమెరికాలోని డల్లాస్ పార్టీ వేడుకలు జరుగుతుండడం ఆనందదాయకమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.కేసీఆర్ హయాంలో మన హైదరాబాద్ గొప్పగా అభివృద్ధి చెంది డల్లాస్ నగరాన్ని మరిపించేలా రూపుదాల్చిందన్నారు.బీసీ బిడ్డనైన తనను కేసీఆర్ రాజ్యసభకు రెండు సార్లు పంపడం గర్వకారణంగా ఉందని,ఇది బీఆర్ఎస్, కేసీఆర్ తో మాత్రమే సాధ్యమయిందన్నారు.ఇందుకుగాను బీసీలందరం కేసీఆర్ కు కొండంత అండగా ఉందామని ఎంపీ వద్దిరాజు అన్నారు.మనమందరం మరింత కష్టపడి వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి తిరిగి తీసు కొద్దామని పార్టీ శ్రేణులకు ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.

## జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో గిరిజన గురుకుల ప్రతిభా కళాశాల విద్యార్థుల విజయకేతనం







**ర ఘునాథ పాలెం ప్రజాజ్యోతి:** స్థానిక ర ఘునాథ పాలెం గిరిజన గురుకుల ప్రతిభా కళాశాల విద్యార్థులు నేడు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచారు. కళాశాల నుంచి 24 మంది విద్యార్థులు అడ్వాన్సు పరీక్షకు అర్హత సాధించి హాజరు కాగా 18 మంది విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారు వారిలో కె మన్యం ఆలిండియా 337 వ ర్యాంక్ సాధించి కళాశాల మొదటి స్థానంలో ఉండగా పి.ప్రశాంత్ 476 వ ర్యాంక్, పి. విఘ్నేశ్వర్ 962 ర్యాంక్, ఎం.రామ్ చరణ్ 964 ర్యాంక్, ఆర్. భాను కుమార్ 984 ఉత్తమ ర్యాంక్ లతో పాటు ప్రిపరేటరీ ఐఐటీ లకు నలుగురు విద్యార్థులు మంచి ర్యాంకులను సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ మల్లెల బాలస్వామి తెలిపి వైస్ ప్రిన్సిపాల్ నర సింహారావు అధ్యాపకులు శివ శంకర చారి, సత్యనారాయణ, ప్రవీణ్, హరీష్ ,రమేష్ ,వెంకటరెడ్డి రమ్య లతో కలిసి విద్యార్థులను అభినందించారు.

# మేము ఉద్యమకారులం.. కేసీఆర్ బాధితులం..

- కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కేసీఆర్ పతనానికి మేమే కారణం
- మీ బాధితులం కావాలనుకోవడం లేదు..
- అమరవీరుల స్థూపం వద్ద ఉద్యమకారులకు ఘన నివాళి..
- తెలంగాణ ఉద్యమ కారులకు న్యాయం చేయాలని
- బత్తుల సోమయ్య ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టికి వినతి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య ఆధ్వర్యంలో ఖమ్మంలోని అమరవీరుల స్థూపం దగ్గర ఘన నివాళులర్పించారు.అనంతరం సోమయ్య మాట్లాడుతూ వేల మంది విద్యార్థుల ప్రాణ త్యాగమే నేటి తెలంగాణ రాష్ట్రం, కానీ గత 12 ఏళ్లుగా ఉద్యమ కారుల కుటుంబాలకు చేసింది ఏమి లేదు.., కేవల పది కేజీల పూలు జల్లి నివాళులర్పించి, చేతులు దులుపు కుంటున్నారు. ఒక్కప్పుడు నిధులు, నీళ్లు, నియామకాల కోసం మాత్రమే కాదు పరాయి పాలన నుంచి విముక్తి కోసం పోరాటం చేశామని అన్నారు. కానీ నేడు స్వ రాష్ట్రంలో సొంత పాలకులపై హక్కులు సాధించుకునేందుకు అడుక్కునే పరిస్థితి దాపురించిందనీ ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలను పోగొట్టుకున్న తల్లుల ఘోష గత ప్రభుత్వానికి వినిపించలేదు.., వాళ్ళ ఉషారు తగిలి ఆ ప్రభుత్వం నామరూపాలు లేకుండా పోయిందని అన్నారు. తెలంగాణ ఇచ్చారని ఉద్యమకారుల ఆవేదన అర్థం చేసుకుంటారని ప్రతి ఊరు తిరిగి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్నామని అన్నారు. ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఉద్యమ కారులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో మీనమేషాలు లెక్కపెడుతున్నారు. తెలంగాణలో దోచుక్కున డబ్బు విదేశాల్లో ఎక్కడ దాచుకుంటున్నారో ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, గత పాలకులు అలా చేస్తే.., ప్రస్తుత పాలకులు అందాల పోటీల పేరుతో వేల కోట్ల రూపాయలు ఎవరి పాలు చేస్తున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. గత పదేళ్లు వెలమ దొరలు పాలించి దోచుకున్నారు.., నేడు రెడ్డి దొరలు అదే బాటలో ప్రయాణం చేస్తున్నారని ఆరోపించారు. ఖమ్మం జిల్లాకు త్రిమూర్తుల్లాంటి ముగ్గురు మంత్రులు ఉన్నారని ఆశపడ్డాం కానీ మా ఆశలు అడియాశలు చేస్తున్నారని సోమయ్య అన్నారు. అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా.., ఎన్నడూ కూడా ఉద్యమ కారుల గురించి ఆలోచన చేసిన పాపాన పోలేదని, వాళ్ళ కుటుంబాలను పలకరించిన పాపాన పోలేదని ఆరోపించారు. గొప్పలు చెప్పుకోవడానికి పరిమితమవుతున్నారేతప్పా.., మా ఆవేదన అర్థం చేసుకోవడం లేదని బత్తుల సోమయ్యా అగ్రంహం వ్యక్తం చేశారు. ఎప్పుడూ మాట్లాడినా 6 గ్యారెంటీల గురించే తప్పా.. ఉద్యమకారుల గురించి వాళ్ళ నోటి నుంచి ఒక్క మాట కూడా రాలేదని అన్నారు. ఎంత సిగ్గు చేటు.. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై ఇప్పటికైనా ఒక ప్రకటన చేయక పోతే మరో ఉద్యమానికి ఖమ్మం నుంచే నాంది పలుకుతామని హెచ్చరించారు. ఉద్యమాలు మాకు కొత్త కాదని, అమరవీరుల సాక్షిగా శభధం చేశారు.ఉపముఖ్యమంత్రి వినతి...<అనంతరం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను సోమయ్య ఆధ్వర్యంలో కలిశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వినతి పత్రం అందజేశారు. దీనికి భట్టి సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రితో చర్చించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సోమయ్య తెలంగాణ ఉద్యమంపై రాసిన పుస్తకాన్ని ఉప ముఖ్యమంత్రి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు అంబాల రామారావు, ప్రధాన కార్యదర్శి అంగిడి బిక్షం, సీనియర్ ఉద్యమకారుడు కోయ వెంకటనారాయణ, మలి దశ ఉద్యమకారులు తునికి పాటి లక్ష్మణ చారి, ఎస్ కే ఫక్రుద్దీన్, ఎస్.కె అఫ్జల్, అశోక్ సింగ్, కుర్రి ముత్తయ్య, ఉల్లోజు వెంకన్న, వడితీయా రాజేష్ నాయక్, ఉల్లంగి పద్మ, లక్ష్మీకాంతమ్మ, జాగాటి నాగేశ్వరరావు, రామాంజనేయులు, గజ్జల ఎల్లయ్య, ఎల్. రామస్వామి, కాలింగ్ గురువయ్య, ఏపూరి సత్య నారాయణ, పెద్దపాక విజయ్ కుమార్, గుగులోతు మంగి లాల్, ఆంగోతు రామ్మూర్తి, కూరపాటి కృష్ణమూర్తి, వడ్డే బోయిన వెంకటేశ్వర్లు, బొల్లికొండ పాపయ్య, తుడుం వీరబాబు, బండీ వెంకట్, మందడి వెంకటేశ్వర్లు, పెద్దపాక విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జెండాను ఎగరవేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రగతి మైదానంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరవీరుల స్థూపం దగ్గర అమరవీరులకు ఘన నివాళులర్పించి,జాతీయ జెండాని ఆవిష్కరించి, స్వాతంత్ర సమరయోధులను సన్మానించి,పోలీస్ అధికారులతో గౌరవ వందనం స్వీకరించిన అనంతరం నృత్య ప్రదర్శనలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన చిన్నారులకు ప్రశంసా పత్రాలను అందజేసి, రైతులకు విత్తనాలను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,సహకార మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబ శివరావు,జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్,ఎస్పీ బి.రోహిత్ రాజుగారు,ముఖ్య నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం దినోత్సవ వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను, పార్టీ జెండాను ఆవిష్కరించిన మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, ఆర్ జె సి కృష్ణ, కూరాకుల నాగభూషణం జిల్లా ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మయూరి సెంటర్ లోని అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వారు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రూరల్ బి.ఆర్ .ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమర్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కర్ణాటి కృష్ణ, మాజీ ముదిగొండ మండలం ఎంపీపీ సామినేని హరిప్రసాద్, నాయకులు ఉప్పల వెంకటరమణ, వైవి ప్రసాద్, బిచ్చాల తిరుమలరావు, ముత్యాల వెంకటప్పారావు, లకావత్ గిరిబాబు, కార్పొరేటర్లు శీలంశెట్టి వీరభద్రం, మాటేటి నాగేశ్వరరావు, నాయకులు మహమ్మద్ రఫీ (రసూల్), బంక మల్లయ్య, చిత్తారు సింహాద్రి, మీగడ శ్రీనివాస్ యాదవ్, బలుసు మురళి కృష్ణ, సద్దాం షేక్, చీకటి రాంబాబు, మద్దెల విజయ్, అక్కినేపల్లి వెంకన్న, రవికుమార్, వెంకట నారాయణ,ఉద్యమకారులు ఆసిఫ్ అహ్మద్, బురాన్ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు
- హాజరైన మాజీ ఎమ్మెల్సీ బాలసాని, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్
- అధిక సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన వారి త్యాగం మరువలేనిదన్నారు. తెలంగాణ ఏర్పడి 12వ సంవత్సరంలోకి వచ్చామని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. దేశంలో ఆదర్శంగా నిలిచేలా.ముందుకు సాగుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## త్రివేణి లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ఖమ్మం నగరంలో త్రివేణి పాఠశాల యందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ఇతర సిబ్బందికీ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులైన వీరులందరికీ ముందుగా శ్రద్ధాంజలి ఘటించారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తెలంగాణ ప్రగతి పథంలో నడవడానికి ఎంతో తోడ్పడుతుందని అన్నారు. తెలంగాణ సంస్కృతి సాహిత్యం వ్యవసాయం ఆర్థిక రంగాలలో అద్భుతమైన ప్రగతిని సాధించి దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం స్వీయ పరిపాలనలో దేశంలో అగ్రస్థానంలో నిలవాలని, తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థుల ఉద్యోగుల పాత్ర అభినందనీయమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బోనకల్,జూన్ 02,(ప్రజాజ్యోతి):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం మండలంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల అధికారులు బోర్డర్ లో గల అమరవీరుల స్థూపం వద్ద ఘన నివాళులు అర్పించారు,అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి కడారి విజయ్ భాస్కర్ రెడ్డి,తహశీల్దార్ కార్యాలయం నందు,తహశీల్దార్ మద్దెల రమాదేవి,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ వెంకన్నతో పాటుగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలో జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు.గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు జెండా ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్ రమాదేవి,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు నవీన్ కుమార్, మైథిలి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కిలారీ సురేష్,టీడీపీ కార్యదర్శి కొంగర జగన్,వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు షేక్ మౌలాలి, మాజీ ఎంపీటీసీ రమేష్,సూపర్డెంట్,ఎపీఓ క్రిష్ణకుమారి ,యుడిసీ, జూనియర్ అసిస్టెంట్స్ పాసంగులపాటి కోటేశ్వరరావు,రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన నెల్లూరి కోటేశ్వరరావు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించి, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ముందు నుండి బిజెపి చిన్న రాష్ట్రాలకే మొగ్గు చూపుతుందని, అందులో భాగంగానే పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర ప్రజల వాణిని వినిపించి రాష్ట్ర ఆవిర్భావానికి పునాది వేసిందని గుర్తు చేశారు. రాష్ట్ర ఆవిర్భావానికి ఆజ్యం పోసింది బిజెపినేనని, కాంగ్రెస్, బీఆర్ ఎస్ లు ప్రజలను మభ్యపెడుతూ రాష్ట్రాన్ని దోచుకుంటున్నాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12ఏళ్లు పూర్తయినప్పటికీ ప్రజలకు అందాల్సిన ఫలాలను దక్కకుండా చేస్తూ గత బీఆర్ ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ లు తీవ్రంగా మోసగిస్తున్నాయని విమర్శించారు. కేంద్రం నుండి వచ్చే అభివృద్ధి ఫలాలకు స్థానిక ప్రభుత్వాలు తమ ముద్ర వేసుకుంటూ పబ్బం గడుపుతున్నాయని, అంతకు మించి చేసే అభివృద్ధి ఏమీలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే దిశగా కాంగ్రెస్ పాలకులు ముందుకు సాగాలని, లేనిపక్షంలో బిజెపి రాష్ట్ర రథసారధి కిషన్ రెడ్డి



నేతృత్వంలో ఉద్యమాలకు కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు గెంట్యాల విద్యాసాగర్, సన్నే ఉదయ్ ప్రతాప్, గోంగూర వెంకటేశ్వరరావు, మందడపు సుబ్బారావు, జ్వాలా నర్సింహారావు, అల్లిక అంజయ్య యాదవ్, రుద్ర ప్రదీప్, శ్యాంరాథోడ్, మందడపు సరస్వతి తదితరులు పాల్గొన్నారు.సుధాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజలకు బిజెపి జాతీయ నాయకులు, కర్నాటక, తమిళనాడు కో`ఇన్ చార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావుకు ఫోన్ చేసి కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ శ్రేణులకు తన అమూల్య సందేశాన్ని వినిపించారు.

## మంత్రి పొంగులేటి క్యాంపు ఖమ్మం కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తుంబర దయాకర్ రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** 2025 జూన్ 3 మంగళవారం మధ్యాహ్నం 12.00గంటలకు ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్ మండల, ఏదులాపురం మున్సిపాలిటీల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హాజరవుతారు. కావున ఖమ్మం రూరల్ మండల, ఏదులాపురం మున్సిపాలిటీలోని ఆయా ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సకాలంలో హాజరు కావాల్సిందిగా కోరుతున్నాం.లబ్ధిదారులు ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా తీసుకుని రాగలరు.

## చెన్నూరు సొసైటీ నూతన సభ్యులకు కొత్త రుణాలు పంపిణీ



**కల్లూరు,జూన్ 02(ప్రజా జ్యోతి ) :** చెన్నూరు సొసైటీ పరిధిలో గల గ్రామాల నూతన సభ్యులకు వ్యవసాయ కొత్త రుణాలను సుమారుగా 40 మంది సభ్యులకు రూ 30 లక్షలు రూపాయలను కల్లూరు డీసీసీబీ అసిస్టెంట్ మేనేజర్ పుష్ప సూపర్వైజర్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో చెన్నూరు సొసైటీ చైర్మన్ పాలెపు రామారావు ఆధ్వర్యంలో సొసైటీ కార్యాలయంలో సోమవారం నూతన సభ్యులకు రూ 30 లక్షల రూపాయలను అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సొసైటీని అభివృద్ధి పథంలో ఉంచడమే తన లక్ష్యం అంటూ నూతన సభ్యులకు వ్యవసాయ కొత్త రుణాలు ఇవ్వడం పట్ల చాలా సంతోషంగా ఉందని రైతు బాగుపడటమే నా యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని ఆయన తన ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు దంతాల సీతయ్య మోర్తాల వెంకటరెడ్డి జాలా వెంకటకృష్ణ పగడం ప్రసాద్ నల్లగట్ల పుల్లారావు నల్లగట్ల ఆనందయ్య గట్టిగుండె ప్రభాకర్రావు జానపాటి రోజ్ వేణు,జానపాటి రాహేలు సొసైటీ సీఈవో దేవరపల్లి మురళీకృష్ణ చౌదరి సొసైటీ సిబ్బంది రైతన్నలు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు యోగ, అమృత ఆహారం పై అవగాహన సదస్సు




**పెనుబల్లి, జూన్ 02, (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సంబరాలలో భాగంగా ఆరవ రోజు పెనుబల్లి మండలం విశ్రాంతి ఉద్యోగుల సంఘానికి, యోగ పైన అవగాహన కల్పించి, యోగ సాధన తో పాటు, అమృత ఆహారం తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను యోగా ఇన్స్పెక్టర్ లు రామకృష్ణ, శిరీష వివరించడం జరిగినది. నిత్యజీవితంలో అమృత ఆహారం తీసుకోవడం వల్ల మనలో ఉన్న సద్గుణాలు ప్రేరేపించబడి మనలో ఉన్న అరిషడ్ వర్గాలన్నిటిని జయించడానికి అవకాశం ఉంటుంది.. ప్రతి మనిషి శాంత స్వభావంతో, ప్రేమ, ఆప్యాయత అనురాగాలతో, సత్ప్రవర్తనతో మెలుగుతారని యోగా మాస్టర్ రామకృష్ణ వివరించారు. ఈనెల జూన్ 21వ తారీఖున జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమనలో ఉద్యోగ సంఘాలు, గ్రామ ప్రజలు అందరూ కూడా పాల్గొనాలని ఆయుష్ విభాగం కోరడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఆయుష్ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్, ఫార్మసిస్ట్ అఖిల, నారాయణమ్మ, రిటైర్డ్ ఉద్యోగులు చాంద్ భాషా, ముస్తఫా, రిటైర్డ్ సి ఐ నర్సిరెడ్డి, సుంకర సత్యనారాయణ, కురువేటి సత్యనారాయణ తదితర రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడాలి

- టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి
- ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు




**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** స్థానిక ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడాలని టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర 12వ అవతరణ దినోత్సవం వేడుకలను జర్నలిస్టులు సోమవారం ఘనంగా నిర్వహించారు. టీయూ డబ్ల్యూజే ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు చిర్రా రవి మాట్లాడుతూ ... 1969 నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన అమరవీరుల త్యాగం, జర్నలిస్టులు, ప్రజా సంఘాలు, కోట్లాది ప్రజల పోరాట ఫలితంగానే ఈ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటు న్నామన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశ పెడుతున్నారు. కానీ దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల చిరకాల వాంచ ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించి వారి సంక్షేమానికి పాటుపడాలని కోరారు. తెలంగాణలో అస మానతలు లేని పరిపాలన కోసం జర్నలిస్టులు ప్రశ్నించే గొంతుకగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, పొన్నెబోయిన పాన కాలరావు, పులి శ్రీనివాసరావు, నల్లమోతు శ్రీనివాస్, గిరి, వెంకట కృష్ణారావు, రవీందర్, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, పెంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పలు దశ దిన కర్మ కార్యక్రమాల్లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** సోమవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని వరంగల్ క్రాస్ రోడ్, ఎదులాపురం లలో ఆడెపు.చిట్టెమ్మ మరియు బద్దల.శిరీష దశ దిన కర్మ కార్యక్రమాల్లో పాల్గొని చిత్ర పటాలకు పూలు వేసి ఘన నివాలులు అర్పించి ఆత్మలకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించి కుటుంబ సభ్యులను ఓదార్చిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఏపూరి. ఉపేందర్, నవీన్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు లో సిబ్బంది పనితీరు బేష్ అనాసాగారం కు ఉత్తమ సేవలు అవార్డు అందజేత అడిషనల్ కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి.



**నేలకొండపల్లి, జూన్ 2 ప్రజా జ్యోతి:** జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో సిబ్బంది రైతులకు మంచి సేవలు అందించినట్లు అడిషనల్ కలెక్టర్ పి.శ్రీని వాసరెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో నేలకొండపల్లి మండలం లోని అనాసాగారం ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జీ బొడ్డు సంతోష్ ను ఉత్తమ సేవలకు గాను ఘనంగా సన్మానించారు. ప్రశంస పత్రం ను అందించారు. సోమవారం కొనుగోలు కేంద్రాల పై సమీక్ష అనంతరం పని తీరు కనపరిచిన. సిబ్బంది ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం లక్ష్యం నెర వేర్చేందుకు సెంటర్ ఇంచార్జీలు మంచి సేవలు అందించారని అన్నారు. ఇటు ప్రభుత్వం కు అటు రైతులకు రైతులకు మధ్య వారధి గా నిలిచి ఆదర్శంగా పని చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మేనేజర్ కె.సంధీప్, వినోద్, గోపి, శివప్రసాద్రెడ్డి, పెరుగు నాగరాజు, వెలిశాల వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వలేదని...

- పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం.. సహచరులు ఆపటంతో తప్పిన ప్రమాదం.




**నేలకొండపల్లి, జూన్ 2 ప్రజా జ్యోతి:** ఇందిరమ్మ ఇళ్లు మంజూరు జాబితాలో తన పేరు లేదని... నిరుపేద అయినా నాకు ఇళ్లు మంజూరు చేయకపోవటంతో మన స్థాపం చెంది ఆత్మహత్యా యత్నం పాల్పడ్డాడు. .. స్థాని కులు అడ్డుకోవటంతో ప్రమాదం తప్పింది... వివరాలు ఇలా ఉన్నా యి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మంగాపురం తండా లో ఇందిరమ్మ ఇళ్లు రాలేదని ...గ్రామానికి చెందిన ధరావత్ కేశ్యా అనే యువకుడు సోమవారం పంచాయతీ కార్యా లయం వద్ద ఆత్మహత్యాయత్నం కు పాల్పడ్డాడు. తొలుత పురుగుల మందు తాగేందుకు హల్చల్ చేశాడు. సకాలంలో గ్రామస్తులు అడ్డుకోవటంతో విరమించారు. కొద్ది సేపటికి పెట్రోల్ తీసుకుని వచ్చి ఒంటి పై పోసుకుని నిప్పు అంటించుకునేందుకు ప్రయత్నించగా.. అక్కడే ఉన్న సహచరులు అడ్డుకున్నారు. బలవంతంగా ఇంటికి తీసుకెళ్లారు. దీంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.




## కార్యకర్తల కోసం ప్రాణం ఇచ్చైనా కాపాడుకుంటా.

- పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి.



**నేలకొండపల్లి, జూన్ 2 ప్రజా జ్యోతి :** బీఆర్ఎస్ కార్యకర్తల కోసం ప్రాణం ఇచ్చైనా కాపాడుకుంటానని పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్రెడ్డి అన్నారు. మండలం లోని కొత్తకొత్తూరు లో సోమవారం జరిగిన సభలో ఆయన మాట్లాడారు...మా కార్యకర్తలను హింసిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మీరు ఒక దెబ్బ కొడితే... రెండు దెబ్బలు కొడతాం అన్నారు. నా దగ్గర డబ్బులు లేకపోయినా...నా చేతనైన సహాయం చేస్తానని అన్నారు. రాజకీయాల శాశ్వతం కాదని.. మన మంచితనమే శాశ్వతం అన్నారు. కాంగ్రెస్ వైపు 10 శాతం కూడ ప్రజలు లేరని అన్నారు. రానున్న ఎన్నికలలో విజయం మనదేనని అన్నారు. ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది . పెట్టారని అన్నారు. కనీసం 2 శాతం మంది తాను మంచి చేయలేదని –చెబితే రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. జడ్పీ వైస్ మాజీ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, షేక్ హుస్సేన్, కమదన ప్రవీణ్, యాతాకుల భాస్కర్, గోలుసు రవి, మాదాసు ఆదాం, దాసరి ఉదయ్, దేవరశెట్టి మురళీ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## నీటి తొట్టెలో పడి చిన్నారి మృతి



**రఘునాధపాలెం మండలం ప్రజా జ్యోతి:** చిన్నారి ప్రమాదవశాత్తు నీటి తొట్టెలో పడి మృతి చెందిన సంఘటన సోమవారం రఘునాధపాలెం మండలంలో జరిగింది. స్థానికులు సమాచారం కొరకు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి రేగుల చిలక గ్రామానికి చెందిన సత్తి నరేష్ భార్య వినోద్ కుమారి, వీరికి ఇద్దరు కుమార్తెలు ఉండగా పెద్ద కూతురు,శ్రీ రాజ్యవి(5) సోమవారం ఉదయం ఐదు ఆరు గంటల ప్రాంతంలో పెద్ద కుమార్తె ఉదయమున నిద్రలేచి అమ్మ ఆకలైతుందంటూ అన్నం పెట్టమని అడిగిన ఆ చిన్నారి రాజవి ఇంట్లో ఉన్న తల్లిదండ్రుల, అమ్మ ఇంట్లో పని చేస్తుండగా, ఆడుకుంటూ ఆ చిన్నారి ప్రమాదవశాత్తు, ఇంట్లో ఉన్న నీటి తొట్టె హౌస్ లో పడిపోయిన చిన్నారిని గమనించని తల్లిదండ్రులు, పెద్ద కుమార్తె చిన్నారి ఎటుపోయిందని ఊరు మొత్తం వెతకగా చివరిగా నీటి తొట్టెలో పడి ఉన్నటువంటి ఆ చిన్నారిని చూసి. వెంటనే నూతి నూతిలో నుంచి తీశారు. అప్పటికే ఆ చిన్నారి మృతి చెందింది, చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిబ్బంది మార్చురీగదికి తరలించారు. చిన్నారి తల్లి దండులు గ్రామస్తులు బంధువులు కన్నీటి పర్యంతం అయ్యారు. సమాచారం అందుకున్న సీఐ ఉస్మాన్ షరీఫ్ పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి పరి శీలించారు. ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రాష్ట్ర ఆవతరణ వేడుకలు



**నేలకొండపల్లి, జూన్ 2 ప్రజా జ్యోతి :** మండలం లోని వివిధ గ్రామాలలో సోమవారం రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాలలో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు... రాష్ట్ర ఆవతరణ ఆవశ్యకత ను వివరించారు. మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు కార్యాయలంలో జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, సిబ్బంది పార్టీ నాయకులు శాఖమూరి రమేష్, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీఓ, తహశీల్దార్ కార్యాలయాలలో జెండా ను ఎగురవేశారు. ఆయా పంచాయతీ కార్యా లయాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## జర్నలిస్ట్ జానీ పాషా తండ్రి అఫ్జల్ మియాకు ఘన నివాళులు టిడబ్ల్యూజేఎఫ్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** టిడబ్ల్యూజేఎఫ్ నాయకుడు, ఆంగ్ల పత్రికా బ్యూరో చీఫ్ జానీపాషా తండ్రి అఫ్జల్ మియాకు టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకత్వం ఘన నివాళు లర్పించింది. పాండురంగాపురంలోని జానీ పాషా స్వగృహంలో అఫ్జల్ మియా భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టి డబ్ల్యు జేఎఫ్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, జిల్లా నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్ లు జానీ పాషా కు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపి ధైర్యం చెప్పారు. నివాళి అర్పించిన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు మానుకొండ రవికిరణ్, వెగినాటి మాధవరావు, షేక్ సుభాన్, కొమిరె వెంకటేశ్వర్లు, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, మధు శ్రీ, రామచంద్రమూర్తి ఉన్నారు.



# ఎకో టూరిజం అభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు

- రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
- సఫారీ వాహనాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధి కి ప్రభుత్వం ప్రణాళికాబద్ధ చర్యలు చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. పులిగుండాల ఎకో టూరిజం కోసం సఫారీ వాహనాన్ని సోమవారం పెరేడ్ గ్రౌండ్ వద్ద రాష్ట్ర డిప్యూటీ సీఎం ప్రారంభించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, పులిగుండాల వద్ద ఎకో టూరిజం అభివృద్ధి కార్యక్రమం లో భాగంగా నూతన సఫారీ వాహనాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటక వృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. పులిగుండాల వంటి ప్రాంతాలను ఎకో టూరిజం హబ్ లుగా అభివృద్ధి చేయడం వల్ల, ప్రాకృతిక సంపదను పరిగణనలోకి తీసుకుంటూ, అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ సఫారీ వాహనాల ద్వారా సందర్శకులకు అరణ్యంలోని వన్య ప్రాణులను సురక్షితంగా దగ్గర నుండి వీక్షించే అవకాశం కలుగుతుందని, ఇది పర్యాటక వృద్ధికి తోడ్పడటమే కాకుండా, స్థానికులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అటవీ శాఖ అధికారులు టాస్క్ ఫోర్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాకరవాయిలో డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభం.

- రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి.



**తిరుమలాయపాలెం, జూన్ 2, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు చేసిన శ్రీ మణికంఠ డయాగ్నస్టిక్ సెంటర్‌ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ సహాయం నరేష్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని తక్కువ ధరలకే ఆరోగ్య పరీక్షలు చేయాలని ఆయన ఈ సందర్భంగా డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులను కోరారు. ఈ డయాగ్నస్టిక్ సెంటర్ పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఖమ్మం వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవడం వేల రూపాయలతో కూడుకున్న పని అని అన్నారు. ఇందుకోసం దయగ్నాస్టిక్ డాక్టర్ అన్వేష్ ఈ మెడికల్ దయగ్నాస్టిక్‌ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. అనంతరం దయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులు బానోతు అన్వేష్ మాట్లాడుతూ.. ఖమ్మం పట్టణానికి వెళ్లాల్సిన అవసరం రాకుండా ఇక్కడే అన్ని రకాల పరీక్షలు నిర్వహించేలా అత్యాధునిక డయాగ్నస్టిక్ సెంటర్‌ను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్కూరి శ్రీనివాసరెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ గుండాల లింగయ్య, మొరపాక నాగయ్య, పల్లా వెంకటరెడ్డి, ఎనెకుంట తండా మాజీ ఎంపీటీసీ భానోత్ శ్రీనివాస్, శ్యాంసుందర్ రెడ్డి, దండ లింగయ్య, కొత్తపల్లి మధు, దూశర్ల నరేష్, బండారు వెంకటరెడ్డి, తన్నీర్ మల్సూర్ పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

- - ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహా రావు
- ఖమ్మం రూరల్ మండలంలోని టి.సి. వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పాలేరు నియోజకవర్గం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఖమ్మం ఆర్డిఓ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి జి. నరసింహా రావు అన్నారు.సోమవారం సాయంత్రం ఖమ్మం రూరల్ మండలంలోని టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పాలేరు నియోజకవర్గ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.పాలేరు నియోజకవర్గం వారిగా ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆర్డిఓ తెలియజేశారు.ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహా రావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా సంక్షేమ పథకాలు చేరుతాయని, సంక్షేమ పథకాలను ఖమ్మం జిల్లాలో పూర్తి పారదర్శకంగా అమలు చేస్తున్నామని ఆర్డివో తెలిపారు.అంతకుముందు కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు నిర్వహించిన కళా ప్రదర్శన వీక్షకులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, తహశీల్దార్లు రాంప్రసాద్, వెంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెనుబల్లి మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుక

**పెనుబల్లి,జూన్ 02,(ప్రజాజ్యోతి):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం పెనుబల్లి మండలంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల అధికారులు అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ నందు, ఎంఈఓ కార్యాలయం నందు, మహిళా సమైక్య కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం,తహశీల్దార్ కార్యాలయం నందు జండా ఆవిష్కరణలను ఘనంగా నిర్వహించారు. వీరితో పాటుగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు. గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, మండల విద్యాశాఖ అధికారి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ, సూపరిటెంట్, ఎపీఓ, యుడిసీ, జూనియర్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజు జాతీయ స్థాయి నృత్య పోటీల పోస్టర్లను ఆవిష్కరించారు



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జూన్ 7,8వతేదీలలో హన్మకొండలో జరుగనున్న జాతీయ స్థాయి నృత్య పోటీల పోస్టర్లను ఆవిష్కరించారు.మేగా కమల ఏరోబిక్స్,డాన్స్ ఫ్లోర్,క్రాంతి క్రియేటివ్ ఈవెంట్స్ ఆధ్వర్యాన వచ్చే నెల 7, 8వతేదీలలో హన్మకొండ అంబేద్కర్ భవన్ లో జరిగే నృత్య పోటీలకు సంబంధించిన పోస్టర్లను ఎంపీ రవిచంద్ర సోమవారం ఆవిష్కరించి, నిర్వాహకులు సాజన్,క్రాంతిలను అభినందించారు.ఈ పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా వారు ఎంపీ వద్దిరాజును సాదరంగా ఆహ్వానించగా, అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.

## అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం

- తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే
- ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి





**కల్లూరు జూన్ 02(ప్రజా జ్యోతి):** అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అందుకు తెలంగాణ ప్రజలంతా సోనియా గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉండాలని కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి అన్నారు.కల్లూరు వ్యవసాయ మార్కెట్ లో గ్రేడ్ వన్ కార్యదర్శి గుండగోని సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ సభలో పాల్గొని, జాతీయ జెండా ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో విద్యార్థులు,యువకులు ప్రాణాలు అర్పించారని వారి ప్రాణం త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కొట్లాడి తెలంగాణ సాధించామని మలిదశ ఉద్యమంలో విద్యార్థుల మరణాలు చూసిన సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని అన్నారు.విద్యార్థుల ఉద్యమం వల్లే తెలంగాణ వచ్చిందని,ఈ ఉద్యమాల్లో ఎందరో బిడ్డలు తమ ప్రాణాలను అర్పించారని,వారి త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అలాంటి అమరవీరులకు తెలంగాణ జాతి యావత్తు రుణపడి ఉండాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు,భాగం ప్రభాకర్ చౌదరి,యూత్ కాంగ్రెస్ నాయకులు ఆళ్ళకుంట నరసింహారావు,వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్,ఏఎంసీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు,దారా రంగా,దామాల సురేష్ బాబు,బైర్ల కాంతారావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు దామాల రాజు,ఉబ్బన శ్రీనివాసరావు,ఎనుముల రాము,తోట సుబ్బారావు, పసుపులేటి శ్రీనివాసరావు,ఉస్మాన్,ఖాలీద్,ఎస్ కె బాజి,పొన్నూరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.